

జ్యోతిబా పూలేకు భారతరత్న ప్రకటించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా జ్యోతిబా పూలేకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. గు రువారం జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు వినతిపత్రం అందిం చారు. వారు మాట్లాడుతూ కుల వివక్ష పై, మూఢనమ్మకాల నిర్మూలనపై ఎన లేని పోరాటాలు చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మాజ్యోతి బాపూలే అ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయ కులు అంజన్న, సతీష్, కుమార్, వంశీ, సతీ ష పాల్గొన్నారు.

● ఈనెల 11న కలెక్టరేట్ కార్యాల యంలో ఉదయం 9గంటలకు మహా త్మాజ్యోతిబాపూలే జయంతివేడుకల ను ఘనంగా నిర్వహిస్తామని జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధి కారి పురుషోత్తం తెలిపారు.

లబ్ధిదారుడి ఇంట్లో అధికారుల భోజనం



భోజనం చేస్తున్న అధికారులు

జన్నారం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవునిగూడ గ్రామం లో సన్నబియ్యం లబ్ధిదారులు బాది రా వు, లింగారెడ్డి ఇండ్లలో గురువారం మండల తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీవో షరీఫ్‌లు సన్నబియ్యం తో వండిన భోజనం చేశారు. సన్న బియ్యంపై వారి అభిప్రాయాలను అడి గి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మం లో డిప్యూటి తహసీల్దార్ రామ్మోహన్, ఆర్ఐ, సర్వేయర్, పంచాయతీ కార్య దర్శి పాల్గొన్నారు.

ఐటీ హబ్ ఏర్పాటుకు ఆదిలోనే ఆటంకాలు..!

- భూములు ఇచ్చేందుకు రైతుల అభ్యంతరం
- నిబంధనల మేరకు పరిహారం చెల్లించాలని డిమాండ్
- నోటిఫికేషన్ లేకుండానే భూముల స్వాధీనానికి సన్నాహాలు
- అధికారుల వైఖరికి నిరసనగా కోర్టును ఆశ్రయించిన బాధితులు
- చట్ట ప్రకారం భూ సేకరణ జరపాలని హైకోర్టు ఉత్తర్వులు



ఇండస్ట్రియల్ పార్కు కోసం ఎంపిక చేసిన స్థలం



స్థల పరిశీలన జరుపుతున్న అధికారులు (ఫైల్)

మంచిర్యాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మం చిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి లో ఏర్పాటు చేయదలచిన ఇండస్ట్రియల్ హబ్‌కు ఆదిలోనే ఆటంకాలు ఎదురయ్యాయి. సుమారు 292 ఎకరాల స్థలంలో ఇండస్ట్రియల్ హబ్, ఐటీపార్కు ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తరుచుగా చెబుతూ వస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత రైతుల నుంచి భూములు స్వాధీనం చేసుకోగా, పరిశ్రమలు స్థాపిం చే వ్యాపారులకు స్థలాలను అప్పగించడమే మిగిలి ఉంది. ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు, వ్యాపారులను ఆహ్వా నించే క్రమంలో జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ప్రేంసా గర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్‌ల నేతృత్వంలో పరి శ్రమలశాఖ రాష్ట్రస్థాయి అధికారులు ప్రత్యేక స మావేశం ఏర్పాటు చేశారు. భూసేకరణ జరిగినం దున వ్యాపారులు ముందుకు వస్తే భూములు కేటా యిస్తామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు అవస రమైన విద్యుత్, నీటి సౌకర్యం, రహదారుల ఏర్పా టు, తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు.

అధికారుల సంసిద్ధత..

వేంపల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్లు 155, 156, 157,158, 159, 160లలోని అసైన్డ్ భూములతోపాటు, పోచంపాడు శివారులోని సర్వే నెంబర్లు 1,2,8,9,10లలోని సీలింగ్ భూములు మొ త్తం 276.09 ఎకరాలను ప్రభుత్వ స్థలాన్ని ఇండస్ట్రి యల్ పార్కు కోసం సేకరించాలని టీజీఐఐసీఎల్ (తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్) ఆదేశాలతో అధికారులు అవసరమైన చ ర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా సదరు భూములను ఆగస్టులో డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మ ల్సూర్, టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్ర వర్తితోపాటు జిల్లాస్థాయి అధికారులు పరిశీలించి సంసిద్ధత కూడా తెలియజేశారు. అయితే భూ సేక రణ చట్టం ప్రకారం ముందుగా నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం భూ సేకరణ జరపాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా అధికారులు రైతుల నుంచి నే రుగా భూములు స్వాధీనం చేసుకునే ప్రక్రియకు తె రలేపారు. దీంతో వివాదం నెలకొంది.

పేదలకు కేటాయించిన ప్రభుత్వం..

సదరు స్థలం గతంలో కొందరు భూమి లేని నిరు పేదలకు సాగు నిమిత్తం ప్రభుత్వం అసైన్డ్ చేసింది. ప్రభుత్వం నుంచి భూములు పొందిన లబ్ధిదారుల పేరిట అసైన్‌మెంట్ చట్టం ప్రకారం ప్రభుత్వం సా గు హక్కులు కల్పించింది. 1977లో అమల్లోకి వచ్చిన అసైన్‌మెంట్ చట్టం ప్రకారం ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన భూములను హక్కుదారులు కేవలం సాగు మాత్రమే చేయాల్సి ఉంది. క్రయ, విక్రయాలు జరి పేందుకు వీలులేదు. ప్రత్యేక పరిస్థితుల్లో విక్రయాలు చేయాలనుకుంటే అసైన్‌మెంట్ చట్టం ప్రకారం అర్హ తగల వారు మాత్రమే సాగు కోసం కొనుగోలు చేసే వెసులుబాటు ఉంది. అయితే సదరు భూముల్లో అ నేక మంది లబ్ధిదారులు ఇప్పటికీ...

మిగతా 7లో

పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించాలి



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

బెల్లంపల్లి, ఏప్రిల్10(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీపీఐ నాయకులు ఆర్డీ వో కార్యాలయంలో ఆర్డీవో హరిక్రిష్ణకు వినతి పత్రం అందజేశారు. అనంత రం పలువురు నాయకులు మాట్లాడుతూ పట్టణంలో సింగరేణి శిథిలావస్థ ల ఉన్న క్వార్టర్లలో నివసిస్తున్న వారికి జీవో నంబర్ 76 ప్రకారం గత ప్రభు త్వ హయాంలో ఇండ్ల పట్టాలిచ్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఇండ్ల పట్టాల ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. వెంటనే పట్టాల మంజూ రు కు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కృషి చేయాలన్నారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి రేషన్‌కార్డులు అందిస్తామని చెప్పి ఇ ప్పటి వరకు ఇవ్వలేదన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటిలో డంపింగ్ యార్డు లేకపోవడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. డంపింగ్ యార్డు కోసం వెంటనే స్థలం కేటాయించాలని పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యు రాలు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



రిటైర్‌మెంట్ కాలనీలో పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నస్పూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణంలోని రిటై ర్మెంట్ కాలనీ 22వ వార్డులో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నూకల రమేష్, మా జీ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, సింగిల్ విండో డైరెక్టర్ దర్ని మధు, మైనార్టీ నాయకులు చక్రిన్, నాయకులు కృష్ణరావు, పడాల సంజీవ్, కుర్మిళ్ళ భూదేవి, కోసరి శ్రీనివాస్ లతో పా టు వివిధ వార్డులకు చెందిన మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మంచిర్యాల క్రైం : భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం జైబాపు, జైభీం, జై సవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పూదరి తిరుపతి, మాజీ చైర్ పర్సన్ మామిడిశెట్టి వసుంధర రమేశ్, వైస్ చైర్మన్లు మహేశ్, నల్ల శంకర్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోటపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామంలో తాగునీటి ఎద్దడి అనే శీర్షికన మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో నెలకొన్న నీటి స మస్యపై గురువారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో అధికారులు స్పందించారు. అధికారులు గ్రామానికి చేరుకుని సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టారు. ఈ గ్రామంలోని ఎస్సీ కాలనీలో బోరుబావి విద్యుత్ మో టారు పనిచేయక పోవడంతో పాటు మిషన్ భగీరథ నీరు రాకపోవ డంతో కాలనీ వాసులు తాగునీటికి ఇబ్బందులు పడ్డారు. కాగా ఎంపీడీ వో లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్ మొహియొద్దీన్, మిషన్ భగీరథ సిబ్బంది బ్రహ్మణపల్లికి చేరుకుని విద్యుత్ మోటారు పనిచేయని బోరు బావి చోట కొత్త స్టార్టర్‌ను బిగించారు. మరో వైపు మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ మరమ్మతు పనులను చేపట్టారు. దీంతో కాలనీకి తాగునీరంద డంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామిని సన్మానిస్తున్న మహిళలు

జైపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పేద సంక్షేమమే ప్రభు త్వ ధ్యేయమని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మండలంలోని కుందారంలో నూతనంగా రూ. 20 లక్షలతో నిర్మించిన మహిళా భవనాన్ని గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి పె ద్దపీట వేస్తుందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం జైబాపు, జైభీమ్ జైసంవిధాన్ కార్య క్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి దన్నారు. అనంతరం ఐకేపీ మహిళలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూ ఎస్ డీఈ విద్యాసాగర్‌రావు, ఏపీఎం రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

●మండలంలోని కుందారం గ్రామానికి చెందిన మీనాక్షి గ్రేస్ కెప్టెన్ నుంచి ఇటీవల మేజర్‌గా పదోన్నతి పొందగా గురువారం ఆమెను ఎ మ్మెల్యే వివేక్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బెల్లంపల్లి, ఏప్రిల్10(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ పట్టణ అధ్యక్షు రాలు కళ్యాణి అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో రేషన్‌దుకాణాలను, అంగన్‌వాడీకేంద్రాలను సందర్శించి మాట్లా డారు. కేంద్రప్రభుత్వం రేషన్‌దారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అంద జేస్తుంద న్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గావ్‌చలో బస్తీ చలోకార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతి నిధి శ్రీకృష్ణదేవరాయలు, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావ ణ్, పట్టణ కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా సీపీఐ రాస్తారోకో



నస్పూర్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు

నస్పూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి పేదలపై భారం మోపారని నిరసన వ్యక్తం చేస్తూ నస్పూర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తావద్ద జాతీయ రహదారిపై గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తంచేసి రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో కొద్ది సేపు వాహ నాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రూ.50 పెంచ డం చాలా బాధాకరమన్నారు. కార్పొరేట్‌లకు బ్యాంకు రుణాలు 46వేల కోట్లను మాఫీ చేసి సామాన్యులపై ధరల భారం మోపడం దుర్మార్గమన్నారు. ఈ రాస్తారోకో కార్యక్రమం లో నాయకులు లింగం రవి, మొగిలి లక్ష్మన్, రవీందర్, నర్సింగరావు, సురేష్, మహేష్, శంకరయ్య, లచ్చిరెడ్డి, లింగయ్య, రాములు, క్రాంతి పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సీపీఎం నాయకులు గురువారం మంచిర్యాల పట్టణం లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మంచినీటి సౌకర్యం కల్పించడంలో కాంగ్రెస్ విఫలం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

చెన్నూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణానికి మంచి నీటి సౌకర్యం కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం ప ట్టణంలోని చోటా హనుమాన్ ఆలయంలో పూజలు చేసి గావ్ చలో భస్తీ చలో కార్యక్రమాన్ని ప్రారం భిం చారు. అనంతరం నాయకులతో కలిసి గుడి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. 9వ వార్డులోని ప్రజల ఇండ్లకు వెళ్లి ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాల గురించి వివరిం చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకుని పిల్లలతో మాట్లాడారు. చెన్నూరు పట్టణంలో ప్రస్తుతం నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌తో క లిపి 12 నీళ్ల ట్యాంకులు ఉన్నాయని, ఒక్క ట్యాంకు నుంచి కూడా బిందెడు నీరు రఆవడం లేదని ఆరోపిం చారు. గతంలో కాంగ్రె స్ ప్రభుత్వ హయాంలో వినోద్ మంత్రిగా ఉన్నప్పుడు కోటి లింగాల నుంచి రూ. 4 కోట్లతో నిర్మించిన మంచినీటి పథకం చెన్నూరు పట్టణా నికి సంవత్సర కాలం కూడా నీరు ఇవ్వలేదని, అది కాల గర్భంలో కలిసిపోయిందన్నారు. చెన్నూరు నుంచి వేలాది లారీల్లో ఇసుక ఇతర ప్రాంతాలకు వెళ్తుందని, కానీ పట్టణ ప్రజలకు మాత్రం ఇసుక రీచ్‌ను ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ కు టాక్స్‌లు వసూలు చేయడం మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకటేశ్వర్, మాజీ కన్సిలర్ కమ్మల శ్రీనివాస్, నాయకులు శ్రీని వాస్, వెంకట నర్సయ్య, స్వరూపరాణి, శ్రీపాల్, శివకృష్ణ పాల్గొన్నారు.



చోటా హనుమాన్ ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

ఛలో గావ్ కార్యక్రమం

చెన్నూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిష్టంపేట గ్రామంలో బీజేపీ నాయకులు గురువారం చలో గావ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో బస్‌షెల్టర్‌లేదని తమ దృష్టికి తీసుకురా వడంతో బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు. అనంతరం వీరాంజనేయ స్వామి ఆలయాన్ని శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, రమేష్, భూమగౌడ్, రాజేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పెత్తందార్ల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలి

వేమనపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పెత్తందార్ల దౌర్జన్యా లకు అడ్డుకట్ట వేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షు డు బాగాల రాజన్న పేర్కొన్నారు. గురువారం వేమనపల్లి మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలోని మంగెనపల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య అనే యువకుడు అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ పెత్తందారి అయిన ఎనగంటి చిన్నన్న, లక్ష్మీల వేధింపులు, బూతు మాటలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అతని మృతికి కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కన్నయ్య ఆత్మహత్య చేసుకుని ఆరు రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే కానీ, అధికారులు కాని రాకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం మృతుని కుటుంబానికి 5 ఎకరాల భూమి, రూ. 50 లక్షల నష్టపరిహారం , ఇందిరమ్మ ఇల్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పైళ్ల ఆశయ్య, ఎర్మ పున్నం, సంకె రవి, వలీహైదర్, రాజబాబు, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

దండెపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మాతా శిశు సంక్షేమంలో భాగంగా వంద శాతం గర్భవతుల నమోదు చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్‌రాజ్ అన్నారు. ప్రభుత్వ ఆసు పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. డాక్టర్ అప్పాల ప్రసాద్, డాక్టర్ క్రాంతి కుమార్, వెంకటేశ్వర్, వెంకటసాయి ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

● కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ఆంధ్ర జ్యోతి) : జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొర కు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 321 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా మ ని, నిబంధనలప్రకారం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తామన్నారు. గ్రేడ్ ఏ రకానికి రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 మద్దతుధర ఉంటుందన్నారు. సన్న బియ్యంకు మద్దతు ధరతో పాటు క్వింటాలు కు రూ.500 బోనస్ అందిస్తామ న్నారు. జిల్లాలో అవసరం మేర గోనెసంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌరసరఫరా అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

● గీత కార్మికుల సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కామయ్య రక్షణ కిట్లపై శిక్షణ పూర్తి చేసుకుని అర్హత సాధించిన గీత కార్మి కులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజే శా రు. కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తర గతుల అధికారి పురుషోత్తం నాయక్, గీత కార్మికులు పాల్గొన్నారు.

● మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చున్నంబట్టివాడ, శ్రీరాంపూర్ బస్టాండ్, సీతారాంపల్లి ప్రాంతాల్లో జరుగుతు న్న అమృత్ 2.0 నిర్మాణ పనులను గురువా రం కలెక్టర్ కుమార్‌దీపక్ పరి శీలించారు.

● జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో కొనసాగుతున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను గురువారం కలె క్టర్ కుమార్‌దీపక్‌పరిశీలించారు. అంబేద్కర్ జయంతిలోగా విగ్రహ ఏర్పాటు పనులను పూర్తి చేయాలన్నారు.

మినరల్ దోపిడీ

- అనుమతులు లేకుండానే నీటి వ్యాపారం
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా పట్టించుకోని అధికారులు 6
- నీటి శుద్ధిలో నిబంధనలు బేఖాతర్

ఆలస్యంగా రైళ్లు... ప్రయాణికుల అవస్థలు 7

- గంటల తరబడి రైల్వే స్టేషన్‌లో పడిగాపులు
- మూడో లైన్ పనులే కారణమంటున్న అధికారులు

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

● రాంమోహన్, తహసీల్దార్



ఆంధ్రజ్యోతి : ఇసుక అక్రమంగా తరలించకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు?

తహసీల్దార్ : ఇసుక అక్రమ రవాణా కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. అవసరం ఉన్న వారికి రూ.1400 డీడీ కట్టి తీసుకెళ్లాలని సూచిస్తున్నాం. రాత్రి వేళల్లో అక్రమ రవాణా జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. తప్పకుండా చర్యలు తీసుకుంటాం. పోలీసులకు కూడా సమాచారం అందజేశాం.

ఆంధ్రజ్యోతి : సన్న బియ్యం పంపిణీ ఏ మేరకు వచ్చింది?

తహసీల్దార్ : మండలంలో 22 రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందజేస్తున్నాం. ఇందులో తెల్లరేషన్ కార్డులు 9,746 ఉండగా, 1,912 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. 90 శాతం మేర బియ్యం పంపిణీ పూర్తయింది.

ఆంధ్రజ్యోతి : కొత్త రేషన్ కార్డు ప్రక్రియ ఎంత వరక వచ్చింది?

తహసీల్దార్ : కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటి వరకు 1600 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సిబ్బందితో విచారణ జరిపిస్తున్నాం. అర్హులైన వారిని గుర్తించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం

ఆంధ్రజ్యోతి : కులం, నివాస, ఆదాయ ధ్రువీకరణ దరఖాస్తులు సకాలంలో అందజేసేం దుకు ఏం చర్యలు తీసుకుంటున్నారు.

తహసీల్దార్ : మీ సేవలో దరఖాస్తులు చేసుకున్న వారికి నిబంధనల మేరకు అందజేస్తున్నాం. 2016లో కులం సర్టిఫికెట్ తీసుకుంటే మళ్లీ దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదు. నివాసం, ఆదాయం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- రెబ్బెన, ఆంధ్రజ్యోతి

మినరల్ దోపిడీ



- అనుమతులు లేకుండానే నీటి వ్యాపారం
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా పట్టించుకోని అధికారులు
- నీటి శుద్ధిలో నిబంధనలు బేఖాతర్



కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నీటిని వ్యాపార వస్తువుగా మార్చి కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. మినరల్‌వాటర్ పేరుతో ఏ మాత్రం శుద్ధి చేయని నీటిని క్యాన్లలో నింపి ప్రజలకు అంటగడుతున్నారు. ఇవి ఫిల్టర్ చేసినవని భావించి ప్రజలు సైతం కొనుగోలు చేస్తున్నారు. ఆ నీరు తాగితే పిల్లలు, పెద్దలకు మోకాళ్ల నొప్పులు, ఎముకల సంబంధిత వ్యాధులు వస్తున్నాయని వైదులు చెబుతున్నారు.

● వేసవిలో పెరిగిన డిమాండ్..

వేసవిలో నీటి డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. దీన్ని అనుకూలంగా మార్చుకున్న వ్యాపారులు లాభాల వేటలో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు. జిల్లాలో మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నీటిని ప్యూరిఫై చేసే పేరుతో దందా కొనసాగిస్తున్నప్పటికీ ఎక్కడా కూడా నిబంధనలు పాటించడం లేదని చెబు తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే తాగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు.

అయినా కూడా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ప్రజలకు ఇష్టారాజ్యంగా నీటిని సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో వ్యాపారులు చెలగాటం ఆడుతు న్నారు. ప్లాంట్ల నిర్వాహకులు కోట్లాది రూపా యల దందాచేస్తూ నాణ్యత ప్రమాణాలు ఏమాత్ర పట్టించు కోవడం లేదనే ఆరోపణలున్నాయి. జిల్లాలోని 335 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఏటావేసవి కాలంలో పలుచోట్ల తాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి కాసులను దండుకొంటున్నారు. ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో ఒక్కవాటర్ ప్లాంటును నిబంధనలు పాటించకుండానే ఏర్పాటు చేస్తున్నారు. కేవలం ఒక్క కాగజ్‌నగర్ పట్టణం, మండల ప్రాంతాల్లో 60కిపైగా మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేశా రు. జిల్లా వ్యాప్తంగా వందలాది వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన నిర్వాహకులు నిబంధనలు పాటించకుండానే నీళ్లసరఫరాచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

● కనీస అనుమతులు..

కనీస అనుమతులు పొందకుండానే వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కాగజ్‌నగర్, బెజ్జూరు, కౌటాల, సిర్పూర్(టి), దహెగాం, పెంచికల్ పేట తదితర మండలాలతో పాటు పలు గ్రామాల్లో ఎడాపెడా మంచినీటి శుద్ధిప్లాంట్లు వెలిశాయి. వాల్టా చట్టం ప్రకారం బోరు వేసేందుకు అనుమతి తీసు కోవాల్సి ఉంటుంది. అటు రెవెన్యూ, ఇటు మున్సిపాలిటీ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ తీసుకోవాలి. వీటితో పాటు ఆహార భద్రత, కాలుష్య నియంత్రణ మండలి, గ్రాపంచాయతీ అనుమతి పొందాలి. కానీ ఏవేమి పట్టించుకోకుండానే వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధ జలం పేరిట అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ఒక్క నీటి ప్లాంటు ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నట్లు చెబుతున్నారు.

వీటిలో గుర్తింపు ఉన్న శుద్ధ జల కేంద్రాలు తక్కువగానే ఉంటున్నాయి. నీటి శాంపి ల్స్ సేకరించాల్సిన సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వదిలేయడంతో వ్యాపారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. నీటిని ప్యూరిఫైచేసి, ఆపై పీహెచ్ స్థాయి, ఖనిజ లవణాలు, ఇతరత్ర పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా అపరిశుభ్ర క్యాన్లలోనే ప్రతీరోజు నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాణా లతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ల నిర్వాహ కులు నిబంధనలు పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం

ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్యకేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాంతో కలిసి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆయుష్ వైద్యులు, ప్రధాన మంత్రి జన్‌మన్ వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లతో వైద్య, ఆరోగ్య సేవలపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలు, పీవీటీజీ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పర్యటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకో వాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది అధికంగా ఉన్నట్లయితే కొరత ఉన్న చోట్ల సర్దుబాటు చేయాలని చెప్పారు. వేసవి కాలం దృష్ట్యా వడదెబ్బ బాధితులకు తక్షణమే వైద్య సేవలు అందించాలన్నారు. వడదెబ్బకు గురి కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద విధులు నిర్వహించే వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలు, పీవీటీజీలు నివసించే ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ అన్నారు. గురువారం మండలంలోని కోసార గ్రామలో సన్న బియ్యంను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో కలిసి సన్న బియ్యం భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ సన్న బియ్యం రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్తయ్య, నిజాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహావీర్ జయంతి

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో గురువారం మహావీర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జైన్ దేవాలయంలో మహావీర్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థంకర బాల వర్ధమానుడి ఊయాలను ఊపడానికి జైన్ భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. బాపునగర్ రోడ్డు నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు గాంధీ చౌక్, వివేకానందచౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా జైన్ దేవాలయానికి చేరుకున్నారు. జైన్ సమాజంతో పాటు నగరంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ఊరేగింపునకు పలు చోట్ల స్వాగతం లభించింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి మృతి

కాసిపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వేర్వేరు ప్రాంతాల్లో గురువారం ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. కాసిపేట మండలంలోని పల్లంగూడ (రాముగూడ) లో ఒకరు, చెన్నూర్ మండలంలోని నాగాపూర్‌లో ఒకరు మృతి చెందారు..



కిషన్(ఫైల్)

కాసిపేట మండలంలోని పల్లంగూడ(రాముగూడ)కు చెందిన యువకుడు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెడ్మ కిషన్(29)విద్యుదాఘాతంతో గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు దేవాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిషన్ దంపతులు బుధవారం సాయంత్రం స్నానం చేద్దామని ఇంట్లోని బావి వద్దకు వెళ్లి కరెంటు మోటార్ ఆన్ చేస్తే నీళ్లు రాలేదు. దీంతో మోటార్‌ను కదలించే ప్రయత్నం చేయగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కొట్టి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్ సాయంతో మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కిషన్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. గురువారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిం చారు. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.



లింగయ్య(ఫైల్)

నాగాపూర్‌లో కూలీ..

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన కర్నాల లింగయ్య (42) అనే రైతు కూలీ విద్యుదాఘాతంతో గురువారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం గ్రామానికి చెందిన బడికెల లచ్చయ్య పంట పొలం వద్ద బోరుకు అమర్చిన విద్యుత్ మోటారు కాలిపోయింది. మోటారుకు మరమ్మతులు నిర్వహించిన అనంతరం బోరులోకి అమర్చేందుకు గురువారం కర్నాల లింగయ్యతో పాటు మరో ముగ్గురు పాంతెపు రంజిత్, దాద స్వామి, అందె రమేష్ వెళ్లారు. మోటారు అమర్చిన అనంత రం లింగయ్య భుజంపై ఇనుప పైపు పెట్టుకుని ఇంటికి వస్తున్న క్రమంలో పైన ఉన్న 11కేవీ విద్యుత్ తీగలు ఇనుప పైపునకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంట ఉన్న ముగ్గురు లింగయ్యను కాపాడేందుకు ప్రయత్నం చేయగా వారికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. లింగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ వెంకటేశ్వర్‌రావుతో పాటు కొమ్మెర ట్రాన్స్‌కో ఏఈ కేశెట్టి శ్రీనివాస్ పరిశీలించారు. లింగయ్య భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేరాల నియంత్రణకు కార్డన్‌సెర్చ్

జైనూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకే ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ రమేశ్ అన్నారు. మండలంలోని గౌరి గ్రామంలో గురువారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు రవికుమార్, రామకృష్ణ, ఉల్లాస్, బోజ్జారావు, ఆర్ఎస్సై మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

మంచిర్యాల క్రైం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం హమాలీవాడ తూటి శ్రీనివాస్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వనీత తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హమాలీవాడలో పదిగుంటల భూమిని తూటి శ్రీనివాస్ కొనుగోలు చేశాడు. అతని భూమికి సంబంధించి కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నాడు. అయినప్పటికీ శ్రీనివాస్‌పై దేవిరెడ్డి మహేందర్‌రెడ్డి, బొంకూరి శ్రీనివాస్ మరికొందరు కలిసి దాడి చేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): పాత బెల్లంపల్లికి చెందిన నలిమెల రాజయ్య (57) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తాళ్లగురిజాల ఎస్ఐ రమేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాజయ్య మంచిర్యాలలో వెల్డింగ్ షాపు వ్యాపారం చేశాడు. సరైన గిరాకులు రాకపోవడంతో క్రుంగిపోయాడు. ఇటీవల కూతురు వివాహం కోసం అప్పులు చేశాడు. ఓ వైపు వ్యాపారం నడవక చేసిన అప్పు తీర్చలేక మద్యానికి బానిసయ్యాడు. మనస్తాపానికి గురై ఈ నెల 3న ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి

జన్నారం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ భుక్య రమేశ్ (44) గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. రమేష్ ఐదు సంవత్సరాలుగా ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు ఆర్టీసీ డిపోలో బస్ కండక్టర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం విధులు ముగించుకుని రాత్రి ఇంటికి వచ్చి పడుకున్నాడు. గురువారం తెల్లవారుజామున ఛాతిలో నొప్పి వస్తుందని భార్యకు తెలుపాడు. వెంటనే మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య అంజలి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆరేళ్ల క్రితం రమేష్ తండ్రి కిమ్యానాయక్ ఇదే డిపోలో పనిచేస్తూ బస్సులోనే గుండెపోటుకు గురై మృతిచెందాడు. రమేశ్ మృతితో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి.


తాగునీటి సమస్య పరిష్కరించాలి

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ప్రాంతాల్లో అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని మాజీ జడ్పీటీసీ యాకూబ్ అలీ అన్నారు. పట్టణంలోని అబ్రహంనగర్, సర్దార్ వల్లభాయ్‌నగర్, ఆర్‌కే4 గడ్డ, లెనిన్ నగర్ ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో కాలనీవాసులు, లక్ష్మీ, భూమక్క, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు చర్యలు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మహిళలు, విద్యార్థినుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని షీ టీం ఇన్‌చార్జి ఎస్సై వెంకటేశ్వర్లు, మహిళా ఎస్సై శిరీష అన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని బస్టాండు వద్ద జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం షీ టీం ఆధ్వర్యంలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా మహిళలను విద్యార్థినులను అకతాయిలు వేధింపులకు గురైనట్లయితే డయల్ 100కిగానీ 8712670564 నంబర్‌కు ఫోన్, వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద పాఠశాల విద్యార్థినులను ఇబ్బంది కలిగించిన అకతాయిలను గుర్తించి వారిని అదుపులోకి తీసుకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది స్వప్న, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలన



పరిశీలిస్తున్న సీఐ రాజేంద్రప్రసాద్

కాగజ్‌నగర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12న నిర్వహించే శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను గురువారం పట్టణ సీఐ రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకోవల్సిన చర్యలపై కమిటీ సభ్యులకు సీఐ సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం



కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అధికారికి సన్మానం



శరత్‌కుమార్‌ను సన్మానిస్తున్న జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అడ్వయిజర్, జాయింట్ సెక్రటరీని పల్లెర్ల శరత్‌కుమార్‌ను బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి గురువారం గోలేటి జీఎం కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ శరత్‌కుమార్ గతంలో బెల్లంపల్లి ఏరియా ఎన్విరాన్‌మెంటు అధికారిగా పనిచేశారని చెప్పారు. బెల్లంపల్లి ఏరియాలోని పని చేసిన అనుభవాన్ని ఆయన ఏరియా అధికారులకు వివరించారు. కార్యక్రమంలో కైరిగూడ పీవో ఎం నరేందర్, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, ఎన్విరాన్‌మెంటు అధికారి హరిష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గనులతోనే సింగరేణికి భవిష్యత్తు

మందమర్రిటౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని నూతన గనులతోనే సింగరేణికి భవిష్యత్ అని ఏఐసీడబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లీ రాజేందర్ అన్నారు. మందమర్రి ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్‌లో గురువారం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సింగరేణి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు ఒరగబెట్టిందేమిలేదని చెప్పారు. పాత గనులు మూతపడుతున్నాయని, కొత్త గనులు రాకపోతే సింగరేణికి భవిష్యత్ ఉండదని తెలిపారు. సింగరేణి కార్మికుల బావితరాల భవిష్యత్ కోసం తమ యూనియన్ నిర్ణయాత్మకంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సివిల్‌డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు సన్మానిం చారు. కార్యక్రమంలో నాయకులు సత్తయ్య, మహేందర్, శ్రీనివాస్, కుమారస్వామి, ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): సింగరేణి అందించే పాలిసెట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు శిక్షణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది సింగరేణి ఆధ్వర్యంలో 45 కోట్ల రూపాయలను విద్య కోసం ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. శ్రీరాంపూర్ ఏరియాలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు డిప్లొమా పరీక్షలు రాసేందుకు అవసరమైన శిక్షణను సింగంణి అందిస్తున్నట్లు వివరించారు. డిప్లొమా పూర్తి చేసుకున్న వారు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొంది జీవితంలో స్థిరపడవచ్చని సూచించారు. కార్యక్రమంలో సింగరేణి పాలిటెక్నిక్ ప్రిన్సి పాల్, సివిల్ జీఎం శ్రీనివాసరావు, సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్, హెచ్ఎం సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

శ్రీరాంపూర్ ఏరియాలో చెరువుల నిర్మాణానికి అనువైన స్థలాలను జీఎం ఎం శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు 'స్థలాన్ని చూసినట్లు చెప్పారు. త్వరలో ఆయా స్థలాలలో మినీ చెరువులను నిర్మిస్తామని తెలిపారు. జీఎం వెంట డీజీఎం(సివిల్) ఆనంద్‌కుమార్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మీ, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, పర్యావరణ అధికారి హన్మాన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కాంట్రాక్టు కార్మికుడి మృతి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పీ-3 గని మేనేజర్ వాహనం నడుపుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు కోటేష్(55) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. బొలెరో వాహనం తీసుకొని గనివైపు వెళ్తున్న ఆయనకు తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు రాగానే గుండెపోటు రావడంతో వాహనంలోనే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్ రావు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి తమ యూనియన్ అండగా ఉంటుందని చెప్పారు. అలాగే ఎస్ఆర్‌పీ-3 గని కార్మికుడు దొరిశెట్టి తిరుపతి కుమారుడు పృథ్వీరాజ్ ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని ఈస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్‌లో అండర్ మేనేజర్‌గా పనిచేస్తూ జలపాతంలో పడి మరణించగా, ఆయన అంత్యక్రియలకు ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు శంకర్‌రావు హాజరయ్యారు.

సింగరేణి క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): సింగరేణి క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. బీజేపీ 48వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా ఆర్‌కే-6 కాలనీలో వారు పర్యటించి కార్మిక కుటుంబాల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింగరేణి క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నా యాజమాన్యం గానీ, ప్రభుత్వంగానీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కార్మికులను మోసగించిందన్నారు. రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల భూమి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత డంపింగ్ యార్డ్, సరైన రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల అశోక్‌వర్ధన్, సత్రం రమేష్, మిట్టపల్లి మొగిలి, పిట్టల రవి, ఈర్ల సదానందం, కుర్రె చక్రవర్తి, పానుగంటి మధు, బద్రి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

యాక్టింగ్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): భూగర్భ గనిలో యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు పదోన్నతులు కల్పించాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా అన్నారు. ఆర్‌కే 7 గనిని గురువారం వారు సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. సర్వే ఆఫ్ అయిన ఎస్‌డీఎల్ యంత్రాలు నడపడం వల్ల ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎస్‌డీఎల్ యంత్రాలు, కాలం చెల్లిన ల్యాంపులను, డ్రిల్ మిషన్లను మార్చాలని కోరారు. ఎలక్ట్రీషియన్ కొరత తీర్చాలని, కుక్కల బెదలను నివారించాలని, అండర్‌గ్రౌండ్‌లో పనిచేసే వారికి తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి ప్రసాద్ ండ్డి, పిట్ కార్యదర్శులు మారుపెల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎండ వేడి నుంచి రక్షణకు జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్. సతీష్, పీహెచ్‌సీ వైద్యాధికారి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ఎండా కాలంలో వాంతులు, విరేచనాలు అయినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

వైద్యాధికారి: ఎండలో తిరిగినప్పుడు వాంతులు, విరేచనలు కలిగినప్పుడు. ఓఆర్ఎస్ ద్రావణం, ఉప్పు, నీరు కలిపిన ద్రవపదార్థాలను అందించాలి. సమీపంలో ఉన్న స్థానిక వైద్యులను సంప్రదించాలి.

ఆంధ్రజ్యోతి: పిల్లలు, వృద్ధులు, తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు. వారికి మీరిచ్చే సూచనలు ఏటి..?

వైద్యాధికారి: చిన్న పిల్లలకు తల్లి పాలు ఎక్కువగా తాగించాలి, పిల్లలను ఎండలకు బయటికి తీపుకెళ్లవద్దు. వృద్ధులు వేసవి తాపానికి సొమ్మసిల్లి పడిపోతే ఓఆర్ఎస్ తాగించాలి. కోల్పోయిన లవణాలను వెంటనే పొందగలుగుతారు.

ఆంధ్రజ్యోతి: ఎండలో పని చేసే కార్మికులు, కూలీలు తీసుకునే జాగ్రత్తలు ఏమిటి?

వైద్యాధికారి: కార్మికులు, కూలీలు మధ్యాహ్నం సమయంలో పని చేయకుండా విరామం తీసుకుంటే బాగుంటుంది. అత్యవసర సమయాల్లో చెట్టు నీడలో, నీడ ప్రదేశంలో పనులు చేసుకోవాలి.

-దండేపల్లి, (ఆంధ్రజ్యోతి)

కొత్తపల్లిలో బడిబాట

లక్షెట్టిపేట, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని జెండవెంక టాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసం దర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత విద్యార్థులతో కలిసి గ్రామంలో బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ప్రతి ఒక్కరూ బడీడు పిల్లలను ప్రభుత్వ పా ఠశాలల్లో చేర్పించే విధంగా అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు శ్రీకర్, సీఆర్పీ ప్రజీత్ పాల్గొన్నారు.





కొనసాగుతున్న3వ రైల్వే ట్రాక్ పనులు

ఆలస్యంగా రైళ్లు.. ప్రయాణికుల అవస్థలు

- గంటల తరబడి రైల్వే స్టేషన్‌లలో పడిగాపులు
- మూడో లైన్ పనులే కారణమంటున్న అధికారులు

బెల్లంపల్లి, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఏడాదికాలంగా కొనసాగుతున్న 3వ లైన్ నిర్మాణపనులు ప్రయాణికులకు తిప్పలు తెచ్చి పెడుతున్నాయి. ప్రతీరోజు రైళ్లు గంటల కొద్ది ఆలస్యంగా నడుస్తుండడంతో ప్రయాణికులు స్టేషన్‌లలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. దీంతో కొంత మంది రైలు ప్రయాణం విరమించుకొని బస్సులు, ప్రైవేటు వాహనాల్లో తమ గమ్యస్థానాలకు వెళ్తున్నారు.

అన్నిరైళ్లు ఆలస్యమే...

జిల్లాలోని బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్ టీజోన్, మంచిర్యాల రైల్వే స్టేషన్‌ల మీదుగా ప్రతి రోజు రైళ్ల రాకపోకలు సాగిస్తాయి. ఇందులో ఎక్స్‌ప్రెస్ సూప ర్‌ఫాస్ట్ రైళ్లున్నాయి. పలు రైల్వేస్టేషన్‌ల నుంచి సికిం ద్రాబాద్, కాజీపేట, బల్లార్షా, విజయవాడ, తిరుపతి వెళ్లే వారు ఇంటర్‌సిటీ, ఏపీ, గ్రాండ్‌ట్రంక్, నవజీవన్, చెన్నైసెంట్రల్, రప్తిసాగర్, తెలంగాణ ఎక్స్‌ప్రెస్, సిర్పూర్ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, జీటీ ఎక్స్‌ప్రెస్, జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రోజుకు 8వేల మందికిపైగా తమ ప్రయాణాన్ని సాగిస్తుంటారు. రెండు నెలలకు పైగా అన్ని రైళ్లు నిర్ణీత సమయానికి మించి గంట నుంచి 4 గంటలు ఒక్కోసారి అంతకుమించి ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో సమయానికి రైల్వేస్టేషన్ చేరుకున్న ప్రయాణికులు రైళ్ల కోసం వేచి చూసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తుండడంతో పిల్లాపాపలతో, వృద్ధులతో ముందుగానే స్టేషన్‌లకు చేరుకున్న వారి బాధలు వర్ణనాతీతంగా మారుతున్నాయి. రైళ్ల ఆలస్యానికి 3వ రైల్వేలైన్ నిర్మాణ పనులేనని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది కాలంగా మూడో లైన్ నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో పనులతోనే రైళ్లవేగం తగ్గించి నెమ్మదిగా నడు స్తున్నాయని, రైల్వే అధికారులు తెలుపుతున్నారు.



రైళ్లు సమయానికిరాక వేచిచూస్తున్న ప్రయాణీకులు

భాగ్యనగర్ ఎక్కాలంటే జంకుతున్న జనం...

బల్లార్షా నుంచి సికింద్రాబాద్ మధ్య నడిచే భాగ్యనగర్ రోజూ ఆలస్యంగానే వస్తుండడంతో ప్రయాణికులు అందులో ప్రయాణ చేసేందుకు భయపడుతున్నారు. సికింద్రాబాద్ నుంచి 3.35గంటలకు బయలు దేరి తమ గమ్యస్థానాలకు చేరాలంటే రెండు నుంచి మూడు గంటలకు పైగా ఆలస్యంగా చేరుతున్నారు. ఉదాహరణకు భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 8.25గంటలకు బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌కు రావాల్సి ఉండగా ఒక్కోరో 11గంటలకు, రాత్రి 12గంటలకు వస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ప్రయాణికులు రైల్వే స్టేషన్‌కు చేరు కున్నాక ఇంటికి వెళ్లాలంటే అర్ధరాత్రి సమయంలో వాహనాలు దొరకక తీవ్ర ప్రయాసపడుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..

హైదరాబాద్ నుంచి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లో బెల్లంపల్లికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నాం. భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ 8.30గంటలకు చేరుకోవాల్సి ఉండగా రెండు నుంచి మూడు గంటలు ఆలస్యంగా వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఎక్స్‌ప్రెస్ రైళ్లు సైతం ప్రతిరోజు ఆలస్యంగా నడుస్తుండడంతో అధికారులను సంప్రదిస్తే వివిధ కారణాలు చెబుతున్నారు. రైళ్లు సమయానికి నడిచే విధంగా చూడాలి.

- అరుణ్, ప్రయాణీకుడు బెల్లంపల్లి

నీటి ఎద్దడి తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

నస్పూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలను చేట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ, సీతా రాంపల్లి, శ్రీరాంపూర్, ఆర్‌కే-6, శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాల్లో కొనసాగుతున్న అమృత్-2.0 ట్యాం కుల నిర్మాణ పనులు గురువారం మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. వేసవిలో ప్రజలకు ఏలాంటి తాగునీటి సమస్య రాకుండా కార్యచరణ ప్రకారంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ పథకం నల్లా కలెక్షన్లు ద్వారా ప్రతి ఇంటికి శుద్ధజలం అందిస్తామన్నారు. మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలకు మోటర్లు, నీటి ట్యాంకర్ల ద్వారా, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అమృత్ పథకం 2.0లో భాగంగా నీటి ట్యాంకులు, మోటర్లు, పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట కార్పొరేషన్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.



నస్పూర్‌లో నిర్మాణంలో ఉన్న మంచినీటి ట్యాంకు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

సాధారణ ప్రసవాలే మద్దు

గర్మిళ్ల, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): సిజేరియన్లు వద్దని, సాధారణ ప్రసవాలే మద్దు అని డీఎంహెచ్‌వో డాక్టర్ హరీశ్‌రాజ్ అన్నారు. తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆరోగ్య కార్యకర్తలు, వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా డీఎంహెచ్‌వో డాక్టర్ హరీశ్‌రాజ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో ముందుండాలని అసంక్రమణ వ్యాధుల గుర్తింపులో, మందులను అందుబాటులో ఉంచడం రక్తపోటు, క్యాన్సర్‌లకు అందిస్తున్న వైద్య సేవలపైన సంతృప్తి వ్యక్తం చేశారు.

12న వీర హనుమాన్ విజయ యాత్ర

నస్పూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో ఈ నెల 12న సాయంత్రం వీర హనుమాన్ విజయ యాత్ర ఏర్పాటు చేసా మని విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేవెల్లి రాజలింగు తెలిపారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం సాయంత్రం 5 గంటలకు శోభాయాత్ర ఐబీ చౌరస్తా నుంచి ప్రారంభమై ప ట్టణ పురవీధుల్లో కొనసాగుతుందన్నారు.

హనుమాన్ దీక్ష స్వాములు, హిందుత్వ వాదులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. దేశ, ధర్మ దేవాలయ రక్షణ, సనాతన సంస్కృతి, గోమాత సంరక్షణ హైందవ ఐక్యత చాటేలా యాత్రలో పాల్గొ న్నాలని సూచిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వేముల రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపత్తి కనకతార, నాయకులు సంజీవ్, ముత్యం పద్మ, ముత్యం సంధ్యారాణి, విద్యాసాగర్, సురేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలి

జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు

భీమిని, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలను స్వచ్ఛంగా ఉంచేందుకు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మొబైల్‌యాప్ తనిఖీల్లో భాగంగా ఆయన గురువారం భీమిని, బిట్టూర్‌పల్లి గ్రామా లను సందర్శించారు. గ్రామాల్లోని పారిశుధ్య కార్యక్రమాల నిర్వహనను పరిశీలించారు. అభివృద్ధి పనుల గూర్చి కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. జీపీల్లోని రికార్డులు పరిశీలించి, నిధుల వ్యయం గూర్చి వాకాబు చేశారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఈ సందర్బంగా డీపీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, తడి పొడి చెత్త వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. వ్యర్థాలతో కంపోస్టు ఎరువుల తయారు చేయవచ్చని చెప్పారు. రోడ్లపై వ్యర్థాలు లేకుం డా చూసుకోవాలని సూచించారు. ఒర్రెలు, వాగుల్లో చెత్త పడవేయ కూడదన్నారు. నర్సరీల్లో మొక్కలకు ప్రతి నిత్యం నీరు పోసి సంరక్షించా లన్నారు. ఎండ వేడి నుంచి మొక్కలను కాపాడేందుకు గ్రీన్‌షెడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో వేదాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణరాజు, జాహెద్ ఉన్నారు.



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వర్‌రావు

సంక్షిప్త సమాచారం

● పాదయాత్ర

దండెపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర భారతదేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేం దుకు కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. దండెపల్లి మండలం కన్నెపల్లి, గూడెం, నంబాల గ్రామాల్లో జైబాపు, జైభీమ్, జై సంబిధాన్ పాదయాత్రను గురువారం నిర్వహించారు.

● అనారోగ్యంతో వ్యక్తి మృతి

తాండూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జంపడు అనే వ్యక్తి గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందినట్లు తాండూర్ ఎస్‌ఐ తెలిపారు. బిక్షాటన చేస్తూ జీవనోపాధి పొందేవాడని తెలిపారు. మృతుని సంబంధీకులు ఉంటే తాండూర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని లేదా, తాండూర్ ఎస్‌ఐ 8712656575కు సమాచారం అందించాలని ఎస్‌ఐ తెలిపారు.

● సమావేశం

భీమిని, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : భీమిని మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం ప్రత్యేకాధికారి జగన్‌మోహన్‌రెడ్డి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్, వెటర్నరీ డాక్టర్, ఎంఈవో పాల్గొన్నారు.

● బిడ్డకు ముర్రుపాలు మేలు

దండేపల్లి, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ గూడెం సెక్టార్ సూపర్‌వైజర్ల జాడి వెంకటలక్ష్మి అన్నారు. మామిడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకహారంపై గురువారం పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.

● గాలి వాన బీభత్సం

బెల్లంపల్లి, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం రాత్రి గంటపాటు ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో పలు విద్యుత్‌స్తంభాల తీగలు తెగిపడ్డాయి. అలాగే పట్టణంలోని ప్రధాన చౌరస్తాల వద్ద ఓ దాబాపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీబోర్డు నేలకొరిగింది. గాలివాన బీభత్సవంతో కరెంటు తీగలు తెగిపోవడంతో అంతరాయం కలిగింది.

ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలి

బెల్లంపల్లి, ఏప్రిల్10(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం సేకరించాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. గురువారం కన్నాల పరిధిలో గల రైతు వేదికలో డివిజన్ స్థాయి ధాన్యం కొనుగోలు దారులకు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఐకేపీ, సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్‌డీవో కిషన్, డీసీఎస్‌వో బ్రహ్మారావు, పాల్గొన్నారు.

● డబుల్ రోడ్డు నిర్మించాలి

భీమిని, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మేయిన్ రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్ర జలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎర్రవాగు వంతెన నుంచి గ్రామీణ బ్యాంకు వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరారు. గురువారం తహసీల్దార్ బికర్ణి దాస్‌కు వినతి పత్రం అందజేశారు.

● నకిలీ విత్తనాలపై అవగాహన ర్యాలీ

దండెపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : నకిలీ విత్తనాలతో కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు అధికారులు గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. గ్లైసిల్ పత్తి సాగుతో జీవవైవిద్యానికి ముప్పు వాటిల్లుతుందని, కలుపు నివారణ కోసం వాడే ప్రాణాంతకమైన గ్లైఫోసెట్ మందుతో జరిగే నష్టాల గూర్చి వివరించారు. రైతులకు, పర్యా వరణానికి నష్టం కలిగించే వాటికి బదులు ప్రభుత్వ ఆమోదిత విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, ఇన్‌చార్జీ ఏవో శ్రీకాంత్, ఎస్సై తహసీనొద్దీన్, ఏఈవోలు అఖిల్, మౌనిక, శరణ్య, సౌజన్య, అర్చన, శ్రీకన్య, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

● హైకోర్టు జడ్జికి ఘన సన్మానం

గర్మిళ్ల, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు జడ్జి ఎన్‌వీ శ్రావణ్‌కుమార్‌ను గురువారం బార్ అసోసియేషన్ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. కార్యవర్గాన్ని జడ్జికి పరిచయం చేశారు. కోర్టు నూతన భ వనం ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల జి ల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండవరం జ గన్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

● మంత్రికి వినతి పత్రం

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ప్రాణహిత ప్రాజెక్టు, కుప్టి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ గురువారం తెలంగాణ జల సౌధలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్సీ కోదండరాం, సిర్పూరు ఎమ్మెల్యే హరీష్‌రావు, తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ గోవర్ధన్, ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్ వినతి పత్రం అందించారు.

● సన్నబియ్యం పంపిణీ చేసేది కేంద్రమే

జైపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమేనని బీజేపీ మండల అధ్యక్షుడు దూట రాజ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని వేలాల గ్రామంలోని రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేముల రమేష్‌గౌడ్, ఆకుల కుమారస్వామి, వేముల తిరుప తిగౌడ్, శ్రీకాంత్, రామగిరి రామ్, మొగిలి, చందు, లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

మందమర్రిరూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొన్నారం గ్రామంలో గురువారం బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. రేషన్ షాపు వద్ద ప్రధాని నరేంద్రమోడీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

డంపింగ్ యార్డు తరలింపుపై స్పందించని ప్రభుత్వం

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో గెలిచిన నెల రోజుల్లో అండాలమ్మ కాలనీలోని డంపింగ్ యార్డును తరలిస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెలలు గడుస్తున్నా డంపింగ్‌యార్డుపై ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించడం లేదని బీజేపీ సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. బీజేపీ స్థాపన దివస్ సందర్బంగా గురు వారం అండాలమ్మ కాలనలో ఛలో బస్తీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడి డంపింగ్‌యార్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే డంపింగ్‌యార్డును తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేష్‌గౌడ్, నాయకులు వెంకటరమణరావు, వెంకటేశ్వర్లు, స్వప్నరాణి, సతీష్‌రావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చెన్నూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకట స్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఓత్కుల పల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు మాట్లా డకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుం దన్నారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కరుణ సాగర్‌రావు, కాంగ్రెస్ నాయకులు హేమంత్‌రెడ్డి ఉన్నారు.

ఐటీ హబ్ ఏర్పాటుకు ఆదిలోనే ఆటంకాలు...!

(5వ పేజీ తరువాయి)

సాగు చేస్తుండగా, కొంత మొత్తం మాత్రం అన్యాక్రాంతం అయిందనే ఆరోపణలున్నాయి.

హైకోర్టును ఆశ్రయించిన బాధితులు...

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయబోయే భూముల లబ్ధిదా రులకు పరిహారం చెల్లింపులపై అభ్యంతరాలు నెలకొన్నాయి. ప్రభు త్వపరంగా అసైన్‌మెంట్ చట్టం ప్రకారం పట్టాలు పొంది ఉన్నందున ప్రస్తుత బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే లబ్ధిదారులతో గతంలో సమావేశం ఏర్పాటు చేసి ఎకరాకు రూ. 13 లక్షలు పరిహాం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ససేమిరా అంటున్నారు. ప్రస్తుతం భూముల ధర మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు సగటున రూ. 6.5 లక్షల వరకు ఉంది. భూ సేకరణ జరిపే స్థలాకు గ్రామీణ ప్రాంతాల్లో..అయితే మార్కెట్ విలువకు మూడు రెట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండురెట్లు పరిహారం చెల్లించాలనే నిబంధన ఉంది. దీంతోపాటు వంద శాతం సులేటియం చెల్లించాల్సి ఉంటుంది. భూ సేకరణ చట్టం ప్రకారమే తమకు పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ససేమిరా అనడంతో ఈ విషయ మై పలువురు రైతులు హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

భూసేకరణ చట్టం ప్రకారమే సేకరించాలి...

బాధితుల పిటిషన్‌ను విచారించిన రాష్ట్ర హైకోర్టు వారిని ఇబ్బంది పెట్టవద్దంటూ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ ఇవ్వకుండా భూ సేకరణ ఎలా చేస్తారని హై కోర్టు ప్రశ్నించింది. నేరుగా భూములు స్వాధీనం చేసుకోవడం భూ సేకరణ చట్ట విరుద్ధమని, తద్వారా ప్రజల జీవించే హక్కు, వాక్ స్వాతంత్రపు హక్కు, ఆస్తి హక్కులను హరించడమే అవుతుందని అభిప్రాయపడింది. ప్రజా ప్రయో జనాల కోసం భూ సేకరణ చేయాల్సి వస్తే 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి చేయాలని పేర్కొంటూ ప్రతివాదులుగా ఉన్న కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లను ఆదేశించింది. హై కోర్టు ఆదేశాల మేరకు అధికారులు భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ప్రక్రియ ముందుకు వెళుతుందా...? లేదా...? అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

అంజన్న స్వాములతో స్నానానికి వెళ్లి.. గోదావరిలో మునిగి బాలుడి మృతి



శశివర్మ(ఫైల్)

దండేపల్లి , ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ దీక్షాపరులతో కలిసి గోదావరి నదిలో స్నానానికి వెళ్ళిన ఓ ఎనిమిదేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన ముత్తె శశివర్మ (8) ప్రతి రోజూ తండ్రితో పాటు ఇతర హనుమాన్ దీక్షాపరులతో కలిసి సమీపంలోని గోదావరి నదికి వెళ్లి పుణ్యస్నానం చేసేవాడు. గురువారం తండ్రి అందుబాటులో లేక పోవడంతో గ్రామంలోని స్వాములతో కలసి స్నానానికి వెళ్లాడు. స్వాములు స్నానం చేస్తుండగా పక్కనే శశివర్మ స్నానం చేస్తూనే ప్రమాదవశాత్తు నీటిలో మునిగి పోయాడు. అది గమనించకుండా స్వాములు ఒడ్డుకు చేరుకుని శశివర్మ కనిపించకపోవడంతో వెంటనే వెళ్లి అతని కోసం గాలించారు. కానీ అప్పటికే పుష్కర ఘాట్ వద్ద నీళ్లలో మునిగి మృతి చెంది ఉండటాన్ని గుర్తించి బయటకు తీశారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని రోదించారు. కన్నెపల్లి గ్రామానికి చెందిన భీమయ్య లావణ్య దంపతులకు ఇద్దరు కుమారులు కాగా శశివర్మ పెద్దవాడు. హనుమాన్ దీక్ష తీసుకోక పోయినా ఉపవాస దీక్ష చేస్తూ హనుమాన్ దీక్షాపరులతో కలసి ప్రతి రోజూ గోదావరిలో స్నానం చేస్తున్నాడు. శశివర్మ కన్నెపల్లిలోని ప్రైవేటు పాఠశాలలో 1వ తరగతి చదువుతున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తైసినోద్దీన్ తెలిపారు.

చదువుకు వయస్సు అడ్డుకాదు

కాసిపేట, ఏప్రిల్21(ఆంధ్రజ్యోతి): చదువుకునే ఆసక్తి ఉంటే వయస్సు అడ్డుకాదని మంచిర్యాల డీఈవో యాదయ్య అన్నారు. గురువారం కాసిపేట మండలంలోని సోమూడెం లంబడి తండ, కాసిపేట, అభ్యాసన కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకోవాలనే ఆసక్తి పట్టుదల ఉన్నవారికి వయస్సుతో సంబంధం లేకుండా చదువుకోవచ్చన్నారు. అనంతరం జిల్లా వయోజన విద్యా అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ వందశాతం అక్ష రాస్యత మండలంగా ఎదగడంలో అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి చౌదరి, సత్యనారాయణ మూర్తి, డీఆర్పీలు బండ శాంభారి, కొండ జనార్ధన్, సుమన్, ఇన్‌స్పెక్టర్లు రాజేశ్వరి, లావణ్య, విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాదాలపై ఉద్యోగులకు సరైన అవగాహన అవసరమని మంచిర్యాల జిల్లా డివిజన్ ఇంజనీర్ ఎండీ కైసర్ అన్నారు. గురువారం రామకృష్ణాపూర్‌లో విద్యుత్ ప్రమాదాలపై ఉద్యోగులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ఆర్. వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బలక్ష్మీ, హాజీపూర్, క్యాతన్‌పల్లి, నస్పూర్ ఏఈలు మహేందర్ రెడ్డి, ప్రభాకర్, రాంచందర్ పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

దండేపల్లి, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మ్యాదరిపేటలో శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణం గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ 8వ వార్షికోత్సరం పురస్కరించుకుని ఆలయ వ్యవ స్థాపకులు లింగాల ప్రకాశ్‌రావు-శ్రీమతి సమక్షంలో పూజలను నిర్వహించారు.

మొబైల్ యాప్‌లో విద్యుత్ ఎల్‌సీ



సదస్సులో మాట్లాడుతున్న విద్యుత్ డీఈ కైసర్

చెన్నూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ మొబల్‌యాప్ ద్వారా ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) తీసుకునే విధానంపై విద్యుత్‌శాఖ అధికారులు గురువారం చెన్నూరు డివిజన్ పరిధిలోని ఓఅండ్ఎం, సిబ్బంది, ఏఈలు, సబ్ ఇంజనీర్లకు అవగాహనసదస్సు నిర్వహించారు. యాప్‌ను ఉపయోగించే విధానాన్ని డీఈ కైసర్, ఏడీఈ బాలకృష్ణ, ఏఈ సుబ్బలక్ష్మీలు వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఆన్‌లైన్‌లో ఎల్‌సీ తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఏఈలు శ్రీనివాస్, వెంకటేష్, శ్రీనివాస్, లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

కిషన్ మరణం తీరని లోటు..

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కాసిపేట, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ సమస్యలు, హక్కుల కోసంఅలుపెరుగని పోరాటాలు చేసిన తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెడ్మ కిషన్ మరణం తుడుందెబ్బ ఉద్యమానికి తీరని లోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. ఆయన మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేసి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని ప్రకటించారు. ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కిషన్‌కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. తహసీల్దార్ పోచన్న, తుడుం దెబ్బ రాష్ట్ర సలహాదారుల కోట్నాక తిరుపతి, జిల్లా అధ్యక్షుడు జీకే శేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు అర్పించారు.



కౌలు కష్టం

- ఏటేటా పెరుగుతున్న భూముల కౌలు ధరలు
- ఈ ఏడాది ఎకరానికి మరో రూ. మూడు వేలు పెంపు
- జిల్లాలో 30 వేలపైగా కౌలు రైతులు

సొంత భూమి లేని రైతులు వ్యవసాయం చేసేందుకు కౌలుకు తీసుకుని పంటలు వేస్తున్నారు. ఏటేటా కౌలు ధరలు పెరుగుతున్నాయి. దీంతో పాటు పెట్టుబడులు సైతం పెరిగిపోతున్నాయి. అష్టకష్టాలు పడి పంట చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు కౌలు రైతును కుదేలు చేస్తున్నాయి.

చింతలమానేపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని భూముల కౌలు ధరలు ఏటేటా పెరుగుతుండడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఓ వైపు పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. మరో వైపు భూముల కౌలు ధరలను యాజమానులు పెంచుతుండడంతో కౌలు తీసుకుని సాగు చేస్తున్న రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మొత్తం 1,19,978 మంది రైతులు ఉన్నారు. ,50,000 ఎకరాలలో యేటా వివిధ పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో సుమారుగా 30వేలపైనే కౌలు రైతు లు ఉన్నారు. భూమి లేదన్న కార ణంగా ప్రభుత్వం అమలు చేస్తు న్న పథకాలు అందకపోవడంతో కౌలు రైతుల పరిస్థితి దయనీ యంగా మారిందని చెబుతున్నారు.

అమలు కానీ హామీలు..

కౌలు రైతులను ఆదుకుంటామని చెబుతున్న సర్కార్ హామీలు అమలుకు నోచుకోవడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం భూములు ఉన్న రైతులకు ప్రతీ సీజనల్‌లో పెట్టుబడి సాయంగా ఎకరాకు ఐదువేల రూపాయల చొప్పున ఏటా పది వేల రూపాయలు అందజేసింది. కేంద్ర ప్రభుత్వం సైతం ఆరు వేల రూపాయలు అందిస్తోంది. కౌలు రైతులకు మాత్రం అటు కేంద్రం నుంచిగానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నంచిగానీ ఎలాంటి సాయం అందడం లేదు. వారికి ఎలాంటి సాయం లేక పోవడంతో అధిక వడ్డీకి అప్పులు తెచ్చి మరీ పంటలు సాగు చేస్తున్నారు.

ఇటు కౌలు ధరలు, అటు పంట సాగుకు పెట్టుబడులు సైతం పెరిగిపోవడంతో కౌలు రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. పంటలో కలుపు తీతకు కూలీ ధరలు పెరిగాయి. భూసారం తగ్గడం, చీడపీడల కారణంగా పంట దిగుబడులు పడిపోతున్నాయి. మరో వైపు చేతికొచ్చిన పంటకు మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర లభించక కౌలు రైతులు నష్టాల బారిన పడుతున్నారు. రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో సర్వేను చేపట్టి సాగుకు యోగ్యం కాని భూముల వివరాలను సేకరించారు. దీని ఆధారంగానే గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను వెల్లడించారు. కాని ఎక్కడా కౌలు రైతుల ఊసెత్తినట్టు కనిపించలేదు. మళ్లీ భూమిని కలిగి ఉన్న రైతులకే పెట్టుబడి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో కౌలు రైతులు దిక్కుదోచని స్థితిలో పడుతున్నారు.

గత ఐదేళ్లలో కౌలు ధరలు ఇలా...

సంవత్సరం	ఎకరానికి ధర (సుమారుగా)
2020-21	8,000
2021-22	8,000
2022-23	10,000
2023-24	10,000
2024-25	12,000
2025-26	15,000

గత్యంతరం లేకనే..

వ్యవసాయం తప్ప మరే రంగంలో పరిజ్ఞానం లేని కౌలు రైతులు గత్యంతరం లేకనే పంటలను సాగు చేస్తు న్నారు. అయినా ప్రభుత్వం కౌలు రైతులను గుర్తిం చడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వాలు, పాలకులు మారినా కౌలు రైతుల పరిస్థితి మారడం లేదంటున్నారు. ఇప్పటికే అటవీ భూములపై హక్కు పొందిన రైతులతో పాటు, అసైండ్ భూములు, ఏజెన్సీ భూములను కల్గి ఉన్న రైతలకు పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారు. కాని కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలతో పాటు ఇతర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గుంట భూమి నిబంధనతో ఆత్మీయ భరోసా కూడా అందేలా లేదు. దీంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నది. ప్రకతీ వైపరీత్యాలతో సాగులో ఏటా నష్టాలే మిగులుతున్నా..

అందని ఆత్మీయ భరోసా..

ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. కానీ కౌలు రైతుల ఊసెత్తకపోవడంతో రైతులు ప్రభుత్వ సాయం కోసం దరఖాస్తులు చేసుకోలేదు. గత ప్రభుత్వం చేపట్టిన భూసమగ్ర సర్వేలోనూ కౌలు రైతులకు అవకాశం దక్కలేదు. ఆర్థిక, వాతావరణ పరిస్థితులకు తోడు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోవడంతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతు న్నారన్న ఆరోపణలున్నాయి. ఎలాంటి భూమి లేని రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తామని ప్రక టించింది. కానీ గ్రామాల్లో ఎకరం..ఆ లోపు భూమిని కలిగి ఉన్న రైతులే ఎక్కువగా సాగు భూములను కౌలుకు తీసుకొని పంటలను సాగు చేస్తున్నారు. అయితే గుంట భూమిని కల్గి ఉన్న వారికి ఆత్మీయ భరోసా వర్తించదని అధికారులు చెప్పడంతో దాదాపు గా ఈ పథకానికి కూడా కౌలు రైతులు అర్హతను కోల్పోయారు. ఎలాంటి ఆధారం లేని రైతు కూలీలకు మాత్రమే ఆత్మీయ భరోసా అందేవిధంగా చర్యలు చేపట్టడంతో పెద్ద ఎత్తున కౌలు రైతులు ఈ పథకానికి దూరమయ్యారు.

గత్యంతరం లేని పరిస్థితుల్లో వ్యవసాయంపై ఆధారపడాల్సి వస్తుందంటున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకపోవడంతో కనీసం కౌలు చెల్లించే పరిస్థితి లేదని చెబుతున్నారు. కౌలును చెల్లిం చేందుకు కూడా అప్పులే చేయాల్సి వస్తుందని వాపోతున్నారు.

భూమి లేదన్న కారణంగా..

భూమి లేదన్న కారణంగా ప్రభుత్వం, బ్యాంకులు కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. కలిసి రాని కాలంతో పంటలు నేలపాలైనా పంట నష్ట పరిహారం చేతికందడం లేదు. సరిపడా కౌలును చెల్లిస్తున్న భూ యజమానులు కౌలు రైతులతో ఒప్పందాలు చేసుకునేందుకు వెనుకాడడంతో ఎలాంటి ఆధారం లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతునే ఉన్నారు. ఎకరాకు రూ. 15 వేలకు మించి కౌలు చెల్లించినా పెట్టుబడి సాయం, భీమా సొమ్ము యజమాని చేతిలోకి వెళ్లిపోతుంది. అయితే ప్రభుత్వం కౌలు చట్టాలను అమలు చేయాలని దీంతో కొంత వరకైనా మేలు జరిగే అవకాశం ఉన్నదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు.



ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరామ్, జలసాధన సమితి కన్వీనర్ నైనాలగోవర్ధన్

కౌటాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నది వద్ద ప్రాజెక్టు నిర్మించాలని గురువారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఎమ్మెల్సీ కోదండరామ్, తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్, ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్‌తో కలిసి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఈ ప్రాంత ప్రజలకు సాగునీటిని అందించేందుకు ప్రాణమిత ప్రాజెక్టు నిర్మించాలని భావించారని చెప్పారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కి కాళేశ్వరం వద్ద ప్రాజెక్టును నిర్మించిందని అన్నారు. దీంతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇక్కడ బ్యారేజీ నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీటిని అందించాలని విజ్ఞప్తి చేశారు.

నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తే చర్యలు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ మనోహర్, ఏవో రామకృష్ణ హెచ్చరిఅంచారు. కాగజ్‌నగర్ పట్టణం లోని ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలు, గోడౌన్‌లను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు తరలించకూడదన్నారు. ట్రాన్స్‌పోర్టుల్లో కూడా నకిలీ పత్తివిత్తనాలు బుక్‌చేసుకోవద్దని సూచించారు. నకిలీ పత్తివిత్తనాలు దిగుమతి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం విత్తన డీలర్లతో సమావేశం నిర్వహిం చారు. నకిలీ పత్తివిత్తనాలు విక్రయించొద్దని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు చర్యలు

పెంచికలపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): విద్యా బలోపేతానికి జిల్లాలో సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని బొంబాయిగూడ గ్రామంలో సమీకృత పాఠశాల ఏర్పాటుకు గురువారం స్థలాన్ని పరిశీలించారు. స్థల వివరాలను స్థానిక రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఆల్బర్ట్ ఉన్నారు.

బీసీ గురుకులాల్లో నాణ్యమైన విద్య

ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): బీసీ గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందుతుందని బీసీ వెల్ఫేర్ జాయింట్ సెక్రెటరీ తిరుపతి అన్నారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్‌లోని మహాత్మజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను గురువారం సందర్శించారు. వంట గది, నిత్యావసర సరుకులు పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమీక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల రత్నాబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన, గిరిజనేత విద్యార్థులు బీహెచ్‌ఈపీ, బీజడ్‌సీ, ఎంబీజెడ్‌సీ, బీకాంసీఏ, ఎంపీసీ, ఎంపీసీఎస్ గ్రూపుల్లో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బెజ్జూరు, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బెజ్జూరు ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. క్రీడా స్ఫూర్తిని చాటేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సకారాం, వెంకన్న, భషరత్‌ఖాన్, హన్మంతు, శేఖర్, రవి, తిరుపతి, రాజారాం, సతీష్, మహేష్, నిర్వహకులు హకీం, జలపతి తదితరులు పాల్గొన్నారు.

మార్లవాయిని సందర్శించిన ఉత్తరప్రదేశ్ బృందం

జైనూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని మార్లవాయి గ్రామాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ బృందం, ప్రజా ప్రతినిధులు గురువారం సందర్శించారు. హైమన్‌డార్ఫ్ దంపతులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ప్రశంసించారు. కార్యక్రమంలో డీపీవో భిక్షపతిగౌడ్, డీఆర్‌డీవో దత్తారావు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా 'పోషణ పక్షం' అమలు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 22 నుంచి నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్షంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖాధికారి భాస్కర్‌తో కలిసి ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, పంచాయతీ క్యాదర్శులు, మెప్మా అధికారులు, యునిసెఫ్ ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుంచి 22 వరకు 15 రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయం తో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుంచి బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు గడిచే దశ ముఖ్యమని చెప్పారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. బాలింతలు, గర్భిణులు, చిన్న పిల్లలు రక్త హీనతతో బాధపడుతున్నారని అన్నారు. వారిని గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారంతో పాటు అవసరమైన మందులు అందించాలని సూచించారు. సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్, మెప్మా పీడీ మోతిరాం, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వంద రోజులు పని కల్పించాలి

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కూలీలకు వంద రోజుల పాటు పని కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కాగజ్‌నగర్ మండలం కోయవాగు గ్రామ పంచాయతీలో గురువారం ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను ఆయన గునపం పట్టి తవ్వి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులు చేపడుతున్నదని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న పనుల్లో ఉపాధి కూలీలకు వంద రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా ఎండలకు ఇబ్బంది పడకకుండా ఉదయం, సాయంత్రం వేళలలో పనులు చేపట్టాలని చెప్పారు. పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అత్యవసర వైద్య సేవల నిమిత్తం ప్రథమ చికిత్స కిట్లను అందబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం చింతగూడ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీను పరిశీలించారు.ఆయన వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, ఎంపీడీవో రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి



లింగాపూర్‌లో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

లింగాపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె స్థానిక నాయకులు, మహిళలతో కలిసి ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఆత్రం సుగుణ మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచి నిరుపేదలపై భారం మోపడం సరికాదన్నారు. కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ లోకేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఆడే ఆత్మారామ్, ఆత్రం శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చవాన్ సునిల్‌కుమార్, మండల నాయకుడు అనిల్ ఆత్రం పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

● ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సేవాభావం కల్గి ఉండాలని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. అంజనేయ స్వామి ఆలయంలో ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయం సాధించిన రవీందర్‌ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

● సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): టోంకినికి చెందిన జయేందర్(19) అనే వ్యక్తి బుధవారం నుంచి అదృశ్యమైనట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

● కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని అష్టలక్ష్మి ఆలయ ప్రాంగణంలో మహాలక్ష్మి యాగంలో ఎమ్మెల్యే హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు.

● వాంకిడి, (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో గురువారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నారాయణ ప్రారం భించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, గణేష్, అనీల్, మొండయ్య పాల్గొన్నారు.

● ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): లింగాపూర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ గణేశ్‌నాయక్ కుటుంబానికి రూ.30 వేలు జిల్లా పోలీసు శాఖ తరపున జైనూరు సీఐ రవీందర్, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు విజయ్ శంకర్‌రెడ్డి గురువారం అందజేశారు. ఎస్పీ శ్రీనివాసరావు ఫోన్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

- ఆర్టీసీ ఆసిఫాబాద్ డిపో పరిధిలో బస్సులకు సంబంధించి ప్రయాణికుల నుంచి సూచనలు, పిర్యాదులను స్వీకరిం చేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీఎం రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలి పారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు 99592 26006 నంబర్‌కు ఫోన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలని సూచించారు.

● బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బెజ్జూరు మండల కన్వీనర్‌గా కొడప విశ్వేశ్వర్‌రావు ఆ పార్టీ నియమించింది. డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు నియామకపత్రాన్ని అందజేశారు.

గ్రామాల్లో అవగాహన ర్యాలీ

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): బజార్‌వాడీ కాలనీలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మండల అధ్యక్షుడు చరణ్ తదితరులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు అసద్, బాలేష్‌గౌడ్, మల్లేష్, అబ్దుల్లా, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయం ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు అరిగెల నాగేశ్వ ర్‌రావు, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వివేక్, శ్రీనివాస్, రాధాకృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ తదితర మండలాలకు చెందిన లబ్ధిదారులుకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కోవ లక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

వాంకిడి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని జైపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. గ్రామంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఎండి పోకుండా ఉదయం, సాయంత్రం నీరు పోయాలని సూచించారు. నర్సరీ లలో మొక్కల సంరక్షణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు. ఎంపీడీవో వెంట ఈజీఎస్ ఏపీఎస్ రావన్ పాల్గొన్నారు.